క్లుప్తంగా

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



ధర్పల్లి: నిరుపేద కుటుంబాల ఇళ్ల స్థలాలను కబ్జా చేసిన భూకబ్జాదారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బాలయ్య, కారల్ మార్క్స్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ధర్పల్లిలో గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి, ఇతరులకు విక్రయిస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు నిమ్మల భూమేష్, సంజీవ్, గంగాధర్, సాయన్న, వెంకట్ పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళి



నిజామాబాద్ రూరల్: మండలంలో జలాల్పూర్ గ్రామంలో బుధవారం బహుజనుల ఆశాజ్యోతి, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా కాన్షిరాం విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సైదుల్ గణేష్, అశోక్, మహమ్మద్ షాధుల్లా, మోహన్, లక్ష్మణ్, బన్నీ, నితిన్, బబ్లు, చరణ్, చందు పాల్గొన్నారు.

చేగువేరా వర్ధంతి



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని యుఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం చేగువేరా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, మహేష్, వేణు, మారుతి, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ




నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని శ్రామిక నగర్‌లో బుధవారం ఐఎఫ్‌టీయూను టీయూసీఐలో విలీనం చేస్తూ జరిగే విలీనసభ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం అవసరమన్నారు. ఇప్పటికే రెండు కార్మిక సంఘాల విలీనం జరిగాయని తెలిపారు. ఈనెల 20న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు నరేందర్, వెంకన్న, రాజేశ్వర్, మల్లేష్, రమేష్, మురళి, సాయికుమార్, సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలి

ఆర్మూర్: విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి తన వైఖరి మార్చుకొని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాంసాగర్ ప్రధాన కాలువతోపాటు వెంకటేశ్వరకాలనీ నుంచి పెర్కిట్ వరకు గల సబ్ కెనాల్ స్థలంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లను తొలగించాలని మాట్లాడటం దుర్మార్గమని పేర్కొన్నారు. నాయకులు సూర్య శివాజీ, వెంకటేష్, మగ్దుమ్ పటేల్, సయ్యద్ ఇస్మాయిల్, ప్రతాప్, ఫరీద్, అలీ, సాయిరాం, వర్ధారెడ్డి, లతీఫ్, పాష, గౌస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నందిపేట్(ఆర్మూర్): ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి కోతలు ప్రారంభమయిన నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ ఎంఎల్, ప్రజాపంథా జిల్లా నాయకులు గంగాదర్ కోరారు. మండలంలోని వెల్మల్ గ్రామంలో బుధవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతోపాటు బోనస్‌ను అందజేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బైన చిన్న మల్లయ్య, రాజలింగం, ఉద్దిరి నర్సయ్య, బూస నల్లన్న, పెద్దరాజన్న పాల్గొన్నారు.



నగరంలో డ్రైఫ్రూట్స్‌తో అమ్మవారికి అలంకరణ





గద్మోల్‌లో కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న మహిళలు.. ఖానాపూర్‌లో..

సరస్వతీమాత.. నమస్తుభ్యం

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్వతి అమ్మవారిగా భక్తులకు దుర్గామాత దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ మున్నూరుకాపు సంఘము దుబ్బ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. న్యాల్‌కల్ రోడ్‌లోని లలితాశ్రమంలో అమ్మవారి లడ్డును వేలంలో రూ. 51,116లకు హైదరాబాద్ చెందిన అనిరుద్‌రెడ్డి దక్కించుకున్నారని ఆలయ ధర్మాధికారి రాజేంద్ర శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొమ్మ సుధాకర్ గుప్తా, మోటూరి వెంకటేశం గుప్తా తెలిపారు. నగరంలోని పలు డివిజన్లలో దేవి మండపాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.



నగరంలో పూజలు చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



సుద్దపల్లిలో దుర్గామాత మండపం వద్ద యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు



కొండాపూర్‌లో..



గౌతంనగర్‌లో ..



దుబ్బలోని మహాలక్ష్మి ఆలయంలో..



నగరంలోని కోటగల్లీలో..



భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్న ధన్‌పాల్



సిరికొండలో అన్నదానం

సంక్షిప్తం

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సిరికొండ: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని గడ్కోల్ బ్రాంచ్ మేనేజర్ యాదగిరిగౌడ్ తెలిపారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం బ్యాంకు సేవలపై రోడ్ షో నిర్వహించారు. రైతులకు అందించే రైతు నేస్తం రుణాల గురించి ఆయన గ్రామస్తులకు వివరించారు. సిబ్బంది సురేంధర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రమేష్, మోహన్, రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాణి, ఆకుల గంగాధర్





జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాణి, ఆకుల గంగాధర్ పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిర సంఘ సమావేశంలో వారిని ఎన్నుకున్నారు. వారిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



మోపాల్: మండలంంలోని నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన కొర్మే నర్సింలు ఇటీవల దుబాయ్‌లో జరిగిన ఓ ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉన్నాడు. బాధితుడు స్వగ్రామానికి రాగా శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు బుధవారం రెండు నెలల సరిపడా కిరాణా సామగ్రి అందజేశారు. వంగల రమణాచారి, లక్ష్మణ్, రవీందర్, వడ్ల అశోక్, కృష్ణ, సురేష్‌చారి, పాండు, చారి, రమేష్ పాల్గొన్నారు.

బోరుమోటారు పూడ్చివేత

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ గ్రామంలో గోపాల్ అనే రైతుకు చెందిన బోరుమోటారును గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లు వేసి పూడ్చివేసినట్లు బాధితుడు బుధవారం తెలిపారు. దీంతో రూ.80వేలకుపైగానే నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గోపాల్ తెలిపారు.

పోస్టుమన్‌కు సన్మానం

మోపాల్: ప్రపంచ తపాల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం అత్యుత్తమ సేవలు అందిస్తున్న



బోర్గాం(పి) పోస్టుమన్ గంగాధర్‌ను లయన్స హారా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యదర్శి చేకూరి ఉదయసూర్యభగవాన్, అధ్యక్షులు నరసింహారావు, కోశాధికారి షేక్‌అహ్మద్, సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో స్థానిక రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో భాగంగా కబడ్డీ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. నాగంపేట్ జట్టు విజేతగా నిలిచిందని అన్నారు. విజేతకు రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్‌ను, రన్నర్‌గా నిలిచిన బాల్కొండ జట్టుకు రూ.5 వేల రూపాయలను అందజేశారు. మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, మాసం గోపి, రెడ్డీస్ యూత్ సభ్యులు లోక సుభాష్, ప్రశాంత్ రెడ్డి, ముస్కు శ్రీను, ముజ్జు తదితరులు పాల్గొన్నారు..

తాగునీటి సమస్య పరిష్కరించండి



వర్ని: మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత వారంరోజులుగా గ్రామంలో తాగునీరు సరఫరా కావటం లేదన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

ఆర్మూర్‌టౌన్: హర్యానా రాష్ట్రంలో మూడోసారి బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకోవడం, జమ్మూకాశ్మీర్‌లో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించడంపై ఆర్మూర్ బీజేపీ నాయకులు సంబరాలు జరుపున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. నాయకులు జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టాలన్నారు. పులి యుగంధర్, దోండి ప్రకాష్, కిరణ్, ప్రశాంత్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బోధన్: సాలూర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ శశి భూషణ్, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మందర్నా రవి, అల్లె జనార్దన్, బాల కృష్ణారెడ్డి, అల్లె రమేష్, రవి, పద్మారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, నాయకులు మొబిన్‌ఖాన్, సాయరెడ్డి, రాములు, జావీద్, కార్తీక్, కిరణ్, రాజు, పోచయ్య, సాయిలు, మోహన్, సాయిలు ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



నవీపేట: మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదును పార్టీ మండల అధ్యక్షుడు ద్యాగసరి న్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి కేంద్రంలో బీజేపీ చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించారు. వ్యాపార కూడళ్లలో సభ్యత్వాన్ని చేపట్టారు. ఇటీవల హర్యాణాలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడంతో స్వీట్లు పంచుకున్నారు. వెంకటరమణి, నాయకులు శ్రీధర్, సంతోష్, పిల్లి శ్రీకాంత్, ఆనంద్, రాజేందర్, ప్రవీన్, రాము పాల్గొన్నారు.

పడగల్‌లో..

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కిసాన్‌మోర్చా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నగేశ్, భానుచందర్, బద్దం సురేష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణాభివృద్ధి కమిటీ (మహాలక్ష్మి ట్రస్ట్) నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని మహాలక్ష్మి మందిరం కల్యాణ మండపంలో ఎన్నికల కమిటీ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. హోరాహోరీగా ఎన్నికలు కొనసాగగా నూతన అధ్యక్షుడిగా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ గంగాధర్‌రావ్ పట్వారీ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బీర్కూర్ శంకర్, ఉపాధ్యక్షులుగా సూరలింగం, ఉద్మీర్ సాయిలు, సంయుక్త కార్యదర్శిగా ఈరవురం చిన్న పోశెట్టి ఎన్నికయ్యారు. మరో 8మంది ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా బరిలో నిలిచి విజయం సాధించారు. నేడు వారు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

వైభవంగా బతుకమ్మ సంబురాలు





డిచ్‌పల్లిలోని మానవత సదన్‌లో బతుకమ్మలతో అధికారులు.. నగరంలోని బాలరక్షాభవన్‌లో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో బుధవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం ప్రధాన వీధుల్లో బతుకమ్మలను ఏర్పాటు చేసి, పాటలు పాడుతూ నృత్యం చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే డిచ్‌పల్లిలోని మానవత సదన్‌లో రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. నగరంలోని బాల రక్షా భవన్‌లో బాలసదనం చిన్నారులు, సిబ్బంది బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు.



రాపుట్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొలిప్యాక్ గ్రామంలో..



మిట్టాపల్లి గ్రామంలో..

తులం బంగారం హామీని నెరవేర్చాలి

- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి
- పలు మండలాల్లో కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి/బాల్కొండ/వేల్పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10నెలలు అవుతున్నా ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు, తులం బంగారం ఇస్తామన్నా హామీ నెరవేర్చలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం మండలంలోని పలువురు లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆసరాగా ఉండటానికి ఒక మేన మామ కట్నంగా కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించారని వెల్లడించారు. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే రూ. లక్ష ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇస్తాం అని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇస్తున్న చెక్‌లు చాలామటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే జరిగిన వివాహాలేనని, వీరందరికి రూ. 1లక్షతో తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ దసరా పండుగకు పేదింటి అడబిడ్డలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు చీరలు పంపిణీ చేయలేదన్నారు. హామీలను సక్రమంగా అమలు చేయకుండా రూ.1,50,000 కోట్లతో ఎవరికి పనికిరాని మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటున్నారన్నారు. అలాగే వేల్పూర్, బాల్కొండ మండలాల్లోనూ ఎమ్మెల్యే పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, పీఏసీఎస్ చైర్మన్‌లు రేగుంట దేవేందర్, కుంట ప్రతాప్‌రెడ్డి, నాయకులు రవి, రఫీ, శేఖర్, జైడీ శ్రీను పాల్గొన్నారు.

సీఎం ఫొటో లేదని కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

కమ్మర్‌పల్లిలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఎందుకు పెట్టలేదని కాంగ్రెస్ నాయకులు అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సీఎం ఫొటోతో పాటు తన ఫొటో కూడా పెట్టాల్సిందని వ్యాఖ్యానించారు. ఇలాంటి పొరపాటు మరోసారి జరగకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,500	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,427	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	50	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	25	50
జిర్నినుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	70	100	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30; చిట్టి పొట్టి(తెలుగు)-7.30; సత్యం సుందరం(తెలుగు)- 10.10
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)